स्वामी दयानन्द के राजनीतिक दर्शन के विभिन्न अवदानों के आलोक में यह निष्कर्ष निकलता है कि उनका सम्पूर्ण जीवन राष्ट्रमय था तथा उनका राज-दर्शन स्वतन्त्रता और स्वराज्य का दर्शन है । उनके चिन्तन में आर्य-संस्कारों, वेद के स्वाध्याय, आर्य-भाषा (हिन्दी) का समर्थन, स्वराज्य का प्राच्य विज्ञान, स्वदेशी के सद्विचार आदि के सिद्धान्तों की विशुद्ध सरणि प्रवाहित है । दयानन्द के विचारों ने भारत को सुदृढ़ और समुन्नत किया है तथा भविष्य में भी इनसे प्रेरणा प्राप्त होती रहेगी। दयानन्द का चिन्तन स्वप्न-दर्शन न होकर यथार्थ-दर्शन है ।

प्राचार्य, रणवीर रणञ्जय स्नातकोत्तर
महाविद्यालय, अमेठी (उ.प्र.)

### याद-टिप्पणियाँ

१. मदनलाल मधु (सम्पादक), समकालीनों की नजर में मार्क्स और एंगल्स, प्रगति प्रकाशन मास्को, पृ० ७१ ।
२. जीवन महता, राजनीतिक चिन्तन का इतिहास, साहित्य भवन आगरा, १९८६ ई०, पृ० ३३० ।
३. प्रशान्त कुमार वेदालंकार, धर्म का स्वरूप, गोविन्दराम हासानन्द दिल्ली, १९८२ ई०, पृ० १९९ ।
४. सुखवीर सिंह, ए हिस्ट्री ऑफ पोलिटिकल थॉट (भाग-१), रस्तोगी प्रकाशन मेरठ, १९७३ ई०, पृ० १८ ।
५. ओमप्रकाश गाबा, राजनीति विज्ञान-कोष बी० आर० प्रकाशन दिल्ली, पृ० १३५-१३६ ।
६. दयानन्द सरस्वती, सत्यार्थप्रकाश (स्वमन्तव्यामन्तव्य प्रकाश), आर्ष साहित्य प्रचार ट्रस्ट दिल्ली, ३३वाँ संस्करण, मार्च १९८६ ई०, पृ० ४०४-४०५ ।
७. महात्मा गाँधी, राष्ट्रभाषा का प्रश्न, राष्ट्रीय साहित्य प्रकाशन दिल्ली, १९४३ ई०, पृ० १ ।
८. रोमाँ रोला, दयानन्द एण्ड आर्यसमाज, सार्वदेशिक आर्य प्रतिनिधि सभा नई दिल्ली, १९८३ ई०, पृ० २८ ।
९. वही, पृ० २३ ।
१०. पं० रामगोपाल शास्त्री, महर्षि दयानन्द की राष्ट्रीय विचारधारा, भारतीय लोक समिति दिल्ली, १९६२ ई०, पृ० ७ ।
११. इन्द्र विद्यावाचस्पति, स्वराज्य संग्राम में आर्यसमाज का भाग, सार्वदेशिक प्रेस दिल्ली, पृ० १ ।
१२. हरविलास शारदा, (सम्पादक), दयानन्द कम्मोमोरेशन वाल्यूम, अजमेर, १९३३ ई०, पृ० ९ ।
१३. सत्यदेव विद्यालंकार, राष्ट्रवादी दयानन्द, (इन्दौर तथा नई दिल्ली), १९४६ ई०, पृ० ९० ।
१४. दत्तात्रेय वाब्ले, दि आर्यसमाज, (हिन्दू बिदाउट हिन्दूइज्म), विकास प्रकाशन, नई दिल्ली, १९८३ ई०, पृ० १२६ ।
१५. उमाकान्त उपाध्याय (सम्पादक), महर्षि दयानन्द की देन, आर्यसमाज कलकत्ता, १९७५ ई०, पृ० ६७ ।
१६. स्मारिका अन्तरराष्ट्रीय आर्यसमाज स्थापना शताब्दी समारोह, सार्वदेशिक आर्य प्रतिनिधि सभा, नई दिल्ली, दिसम्बर १९७५ ई०, पृ० २०७ ।
१७. राजेन्द्र जिज्ञासु (सम्पादक), श्रद्धानन्द-ग्रन्थावली, भाग-८, गौविन्दराम हासानन्द, दिल्ली, १९८७ ई०, पृ० ७३ ।
१८. दयानन्द सरस्वती, सत्यार्थ-प्रकाश, भूमिका, पृ० ३ ।
१९. स्वामी सत्यप्रकाश सरस्वती (सम्पादक), महर्षि दयानन्द के स्वप्नों का भारत, डॉ० रत्नकुमारी स्वाध्याय संस्थान इलाहाबाद, १९८५ ई०, पृ० ३२ ।

# ఏమి పని ఇది మిత్రమా !

- ఎం.వి.ఆర్. శాస్త్రి

నాగపూర్ కాంగ్రెసు సభల్లో శ్రద్ధానంద స్వామి జబ్బుపడ్డాడు. అక్కడి నుంచి ఏకాఎకి కాంగ్డీ గురుకులానికి వెళ్లి **1921** సంవత్సరం మొదటి మూడూ నెలలూ మంచానికి అతుక్కునే ఉన్నాడు. ఆ తరవాత, లేచి కాస్త పనులు చేసుకోవటానికి డాక్టర్లు అనుమతించారు. ఇంకా కొన్ని నెలలపాటు ప్రయాణాలు చేయకూడదు. ఎక్కువ దూరం నడవకూడదు అని ఆంక్షలు పెట్టారు. కాని మే నెల మొదట్లో మోతీలాల్ నెహ్రూగారి అమ్మాయి పెళ్లికి అలహాబాద్ వెళ్లక తప్పింది కాదు.

స్వామీజీ ఎక్కిన పంజాబ్ హౌరా మెయిల్‌లోనే మహమ్మదలీ కూడా ప్రయాణిస్తున్నాడు. ఆయనా అలహాబాద్ పెళ్లికే వెళుతున్నాడు. ఇద్దరూ ఒకే కంపార్టుమెంటులో తారసపడ్డారు. సంభాషణ సహజంగానే నాడు అందరి నోళ్లలో నానుతున్న వివాదం మీదికి మళ్లింది.

అప్పట్లో భారత ప్రభుత్వంలో హోం మెంబరు సర్ విలియం విన్సెంట్. మహమ్మదలీ బ్రిటిషు సర్కారుకు వ్యతిరేకంగా కాబూల్ గవర్నమెంటుతో మంతనాలు సాగిస్తున్నాడనటానికి తన దగ్గర డాక్యుమెంటరీ రుజువులున్నాయని ఆయన లెజిస్లేటివ్ అసెంబ్లీలో ప్రకటించాడు. దానికి కొద్ది రోజుల ముందు సిఐడి వారి చేతుల్లబ్లి పడ్డ మహమ్మదలీ లేఖను సర్ తేజ్‌బహదూర్ సప్రూకు ఆయన చూపించినట్టూ వార్తలొచ్చాయి. అది మహమ్మదలీ రాసిందా కాదా అన్నది తేల్చివేయడానికి వీలుగా ఆ లేఖ ఏదో నిజంగా మీ దగ్గరుంటే బయట పెట్టండి అని శ్రద్ధానందస్వామి ప్రభుత్వాన్ని సవాలు చేశాడు. దానికి సర్కారు నుంచి స్పందన లేదు.

రైలు సంభాషణలో ఈ ఊసులు ప్రస్తావనకొచ్చాయి. 'నేనా? లేఖ రాశానా?' అని ఆశ్చర్యం వ్యక్తం చేసి, 'ఇంతకీ ఉత్తరం ఏ భాషలో రాశానట?' అని అడిగాడు మహమ్మదలీ. 'పర్షియన్ భాషలోనట' అన్నాడు స్వామీజీ. 'ఐతే అది నేను రాసింది కాదు. ఎందుకంటే నాకు అరబిక్ రాదు. పర్షియన్‌లో ఒక్క ముక్కా రాయలేను' అని బదులిచ్చాడు మౌలానా మహమ్మదలీ.

ఈసారి ఆశ్చర్యపోవటం శ్రద్ధానంద వంతు అయింది. అరబిక్, పర్షియన్ భాషలు రెండూ రాని ఈయన మౌలానా ఎలా అయ్యాడబ్బా?

(అనంతర కాలంలో ఆ శంక తీరింది. అమృత్‌సర్ కాంగ్రెసు మీటింగులో హిందూ నాయకులకు పేరుపేరునా ఇస్లాం సందేశం వినిపించి, వారిచేత మతం మార్పించటానికి గొప్ప కృషి చేసినందుకు గుర్తింపుగా అలీగారికి 'మౌలానా' బిరుదును ప్రదానం చేసినట్టు ముస్లిం మత వర్గాల ద్వారా శ్రద్ధానందకు తెలిసింది. 'అమృత్‌సర్ సభలో నేనూ ఉన్నా కదా, ఈయన అంతలా మతబోధ చేయటం నేనెప్పుడు చూడలేదే' అని డౌటొచ్చి ఒకవేళ మీరేమైనా విన్నారా? అని మోతీలాల్ నెహ్రూ, మాలవీయ, సి.ఆర్.దాస్ లాంటి పెద్దలను స్వామి వాకబు చేశాడు. 'అలాంటిదేం లేదే' అన్నారు వారు. ఆఖరికి మహాత్మాగాంధిగారు కూడా తన మీదా అలాంటి మతమార్పిడి ప్రయత్నమేదీ చిన్న అలీ చేయలేదన్నాడు. 'ఔరా మహమ్మదలీ!! ఇదా నీ 'మౌలానా బిరుదు బండారం' నవ్వుకున్నాడు స్వామీజీ).

అసలు విశేషం అది కాదు.

Moulana Muhammed Ali complained about political leaders taking him to task for sending a wire to the Sultan of Kabul, urging him not to make peace with the British Government. I too, urged that it was not a wise step that he had taken. He kept quiet at the time but when we reached the Anand Bhavan (Pandit Nehru's Palace), brother Muhammad Ali took me aside and taking out a paper from his hand-bagh, gave a draft of a telegram to me to read. What was my astonishment when I saw the draft of the self same telegram in the peculiar handwriting of the Father of the non-co-operation movement.

**[*Inside Congress,* Swami Shraddhanand,** p.126**]**

*((బ్రిటిషు ప్రభుత్వంతో సంధి చేసుకోవద్దంటూ కాబూల్ సుల్తాన్‌కు తానేదో తంతి పంపాడని రాజకీయ నాయకులు తనను తప్పు పడుతున్నారేమిటని మహమ్మదలీ రైలు కబుర్లలో ఫిర్యాదు చేశాడు. మీరు చేసింది మంచి పని కాదు అని నేనూ నిరసించాను. ఆయన అప్పుడు ఏమీ అనలేదు. పండిట్ నెహ్రూగారి ఆనందభవన్ ప్రాసాదాన్ని చేరాక మహమ్మదలీ నన్ను పక్కకు తీసుకెళ్లి చేతి సంచిలోంచి ఒక కాగితం తీసి చూపించాడు. ఇదే టెలిగ్రాం రాతప్రతి; చదవండి - అన్నాడు. చూద్దును గదా, నేను నిర్ఘాంతపోయాను. అహింసాత్మక అసహాయోద్యమం కన్నతండ్రి గారి విలక్షణమైన చేతిరాత అది!)*

వింటనే ఎవరికైనా వొణుకు పుట్టాల్సిన మాటలివి. సత్యాన్ని, నియమబద్ధ విశుద్ధ వర్తనను పూటకు పదిసార్లు నొక్కి చెబుతూ తన జీవితాన్ని 'సత్య ప్రయోగశాల'గా వర్ణించిన అహింసా ప్రవక్త ఏమిటి? దేశాన్నేలుతున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా, కుట్రపూరితంగా, విదేశీ పాలకుడితో మంతనాలాడటమేమిటి? మన కాలంలో ఏ కాశ్మీరీ టెర్రరిస్టు గ్రూపలో, దేశంలోని మరో జిహాదీ గుడారమో భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌తో సంబంధాలు పెట్టుకుని ఐ.ఎస్.ఐ. ఏజంట్లుగా పని చేస్తున్నారంటే అది దేశద్రోహమని అంటున్నాము కదా? చైనా యుద్ధ కాలంలోనో, అంతకుముందో దేశంలో కొన్ని కమ్యూనిస్టు వర్గాలు కిమ్యూనిస్టు చైనాకు విధేయులై, రహస్య సంబంధాలు నెరపటాన్ని సైద్ధాంతికపరంగా వారు ఎంత సమర్థించుకునేందుకు వీలున్నా, అది జాతి వ్యతిరేక విద్రోహంగా మనవారు ఎంత సమర్థించుకునేందుకు వీలున్నా, అది జాతి వ్యతిరేక విద్రోహంగా మనవారు ముక్తకంఠంతో తెగనాడారు కదా? మరి 'జాతిపిత' అని ఎవరిచ్చారో తెలియని బిరుదు తగిలించబడ్డ మహాత్ముడు చేసిన పని అలాంటిది కాదా ?

అఫ్ఘాన్ సుల్తాన్‌కు గాంధీగారు ఎలాంటి సందేశం పంపారో మనకేమి తెలుసు? 'సత్యమునే పలుకుము; అహింసను ఆచరించు; యుద్ధాలు కట్టిపెట్టు; మా జోలికి రాకు; ముక్కు మూసుకుని తపస్సు చేసుకో' లాంటి మంచి మాటలేమైనా చెప్పి ఉండొచ్చు కదా అని అనుకుందామా? 'అలీ సోదరులు సుల్తాన్‌కు

సందేశం పంపి ఉన్నట్లయితే, నేనూ అలాంటి సందేశమే పంపుతాను. నువ్వు యుద్ధానికి వస్తే నిన్ను వెనక్కి తరిమేందుకు మా ప్రభుత్వంతో ఏ భారతీయుడూ సహాయపడకుండా నా శాయశక్తులా ప్రయత్నిస్తానని అందులో చెబుతా'నని అలహాబాద్ జిల్లా మహాసభలో ఇంతకుముందు ఉటంకించిన మాటలు గాంధీగారు అనడాన్నిబట్టే - ఆయన స్వహస్తాలతో రాసి పంపిన రహస్య టెలిగ్రాం ఎలాంటిదై ఉంటుందో నిస్సందేహంగా బోధపడటం లేదా? అలీ సోదరులు అఫ్గాన్ అమీర్‌కు పంపినట్టుగా అందరూ భావిస్తూ, తెగ తిట్టిపోస్తున్న తంతి సందేశం నిజానికి మహాత్ముడే స్వయంగా రాసి, మహమ్మదలీ చేత ఇప్పించాడన్న గుట్టు ఎప్పటికైనా బట్టబయలు కావచ్చని ఊహించే, ముందరి కాళ్లకు బంధం వేసినట్టు అలహాబాద్ సభలో ఆ ముందస్తు ప్రకటన దేశాడన్నది స్పష్టమే కదా! విదేశీయులు దండయాత్ర చేస్తే దేశాన్ని రక్షించుకోవటం ఏ ప్రభుత్వానికైనా అవశ్య కర్తవ్యం కాగా, దాని ధర్మం దాని నిర్వర్తించనివ్వకుండా, దేశవాసులను తాను వెనక్కి లాగి, అడ్డుకుంటానని అనటం రాజ్యద్రోహం కాకపోతే మరేమిటి?

ప్రశస్తమైన చరిత్ర వెల్లవేతల కారణంగా మన తరాలకు తెలియకుండా పోయినా, ఆ కాలంలో అది అందరూ అనుకున్నమాటే. గాంధీకి వీరభక్తులు, అనుంగు సహచరులు, అంతేవాసులు సైతం ముక్కున వేలేసుకునేట్టు చేసిన దుస్సాహసమే అది. ఆ కాలాన ఎన్నో పత్రికలు ఘాటుగా, దుయ్యబట్టిన రహస్య కుతంత్రమే అది. ఎవరిదాకానో ఎందుకు? గాంధీకి అనుంగు మిత్రుడు... దక్షిణాఫ్రికా రోజుల నుంచి ఆయన వెంట ఉండి. 'చార్లీ' అని ఆప్యాయంగా పిలిపించుకుని, ఆయనతోబాటే ఇండియాకు వచ్చేసి, వెన్నంటి ఉన్న సి.ఎఫ్.ఆండ్రూస్ అంతటి వాడే 'ఏమి పని ఇది మిత్రమా' అని ఆక్షేపిస్తూ ఉత్తరం రాశాడు. ఆ సంగతి 18-5-1921 తేదీ **'యంగ్ ఇండియా'** పత్రికలో గాంధీగారే బయటపెట్టి, తన నిర్వాకాన్ని వింత రీతుల్లో సమర్థించుకోచూశాడు ఇలా;

Is not my article on "The Afghan Bogey', an invitation to the Afghans to invade the Indian border, and thus do I not become a direct party to violence? Thus asks Mr. Andrews. My article was written for Indians and for the Government. I do not believe the Afghans to be so foolish as to invade India on the strength of my article. But I see that it is capable to bearing the interpretation put upon it by Mr. Andrews. I therefore hasten to inform all whom it may concern that not only do I not want to invite the Afghans or anybody to come to our assistance, but am anxious for them not to come to our assistance. I am confident of India's ability to settle with the Government without extraneous help.

**[*The Collected works of* Mahatma Gandhi,** vol.23, p.161]

*(నేను రాసిన 'అఫ్గాన్ బూచి' వ్యాసం భారత సరిహద్దులపై దాడి చేయమని అఫ్గాన్లకు ఆహ్వానం కాదా ? తద్వారా నేను హింసకు నేరుగా బాధ్యుడిని కావటం లేదా ? అని ఆండ్రూస్ అడుగుతున్నాడు. నా వ్యాసం భారతీయుల కోసం రాసింది. అఫ్గాన్లు నేను రాసిన వ్యాసాన్ని పట్టుకుని దానిమీదే ఆధారపడి ఇండియామీద దాడి చేసేంత మూర్ఖులు అని నేను నమ్మను. కాని ఆండ్రూస్ చెప్పిన ప్రకారం అర్థం తీయడానికి నా వ్యాసం ఆస్కారం ఇచ్చిందని నేను గ్రహించాను. అందుకని దీనికి సంబంధించిన సమస్తమైన వారికీ నేను తెలియజేసేది ఏమనగా - అఫ్గాన్లను ఆహ్వానించాలని నేను కోరుకోవటం లేదు. మన సాయానికి రమ్మని ఇంకెవరిని కూడా నేను ఆహ్వానించదలచటం లేదు. వారెవరూ మనకు సహాయంగా రాకూడదనే నేను తహతహలాడుతున్నాను. బయటి నుంచి సహాయం లేకుండానే ప్రభుత్వంతో తేల్చుకోగలిగిన శక్తి భారతదేశానికి ఉన్నదని నేను విశ్వసిస్తున్నాను)*

నేను రమ్మన్నా కదా అని అఫ్గాన్లు మూర్ఖంగా పరిగెత్తుకొస్తారా ఏమిటి? ఏదో మన వాళ్ల కోసమే అలా అన్నా! అయినా మావాడు అంవీన్నటు, దాని దేశం మీద దాడికి అఫ్గాన్లను ఆహ్వానించటంగా అర్థం చేసుకోవటానికి వీలుంది. కాబట్టి చెబుతున్నా అలాంటి ఉద్దేశమేదీ నాకు లేనే లేదని - అంటున్నాడు యథార్థ వాక్కుల సత్య ప్రవక్త. మన వ్యాసం చదివి, దానే ఆసరాగా చేసుకుని ఏ చైనా వాడూ, ఏ పాకిస్తాన్ వాడూ దేశం మీద దండయాత్రకు రాడు కాబట్టి - 'వీరు మాపై దండయాత్ర చేయండి. మీకు వ్యతిరేకంగా ఎవరూ పని చేయకుండా మా వాళ్లను మేము వెనక్కి లాగుతాం' అని ఇవాళ ఏ బుద్ధిహీనుడైనా విదేశీ పాలకులను ఉసిగొలుపుతూ పత్రికలో వ్యాసం రాయవచ్చా? అది దేశానికి ద్రోహం కాదా?

సరే! వేరే ఉద్దేశం ఏమీ లేదు. అఫ్గాన్లను దాడికి పిలవాలని గాంధీ అనుకోలేదు. మన మీదికి ఎవరూ రాకూడదనే ఆయనే గాఢ్ఠిగా కోరుకున్నాడు. నమ్ముదాం. కాని కర్మంచాలక ఏ అఫ్గాన్ వాడో దండయాత్ర చేస్తే...? వాడిని వెళ్లగొట్టేందుకు బ్రిటిషు సర్కారు పోరాడుతుంటే... మహాత్ముడి ఏమి చేస్తాడు? దేశాన్ని కాపాడేందుకు బ్రిటిషు ప్రభుత్వంతో సహకరిస్తాడా? ప్రజలను సహకరించనిస్తాడా?

లేదట. **యంగ్ ఇండియా** పత్రికలో 18-5-1921న పై వివరణ ఇచ్చిన తరవాత మహాత్ములవారి నోట జాలువారిన మాటలివి:

I would rather see India perish at the hands of Afghans than purchase freedom at the cost of her honour. To have India defended by an unrepentant Government that keeps the Khilafat and the Punjab wounds still bleeding, is to sell India's honour.

**[*The Collected works of* Mahatma Gandhi,** vol.23,p.214]

*(తన గౌరవాన్ని మూల్యంగా చెల్లించి స్వేచ్ఛ కొనుక్కునేకన్నా ఇండియా అఫ్గాన్ల చేతిలో చావడమే మంచిది. ఖిలాఫత్, పంజాబ్ గాయాలను ఇంకా నెత్తురోడేట్టు చేస్తూ, పశ్చాత్తాపపడని ప్రభుత్వంచేత ఇండియా రక్షించబడటం అంటే, ఇండియా పరువును అమ్మడమే.)*

విదేశాల్లో ఎక్కడో తగలేయబడ్డ ఖలీఫా పీఠాన్ని ఇంగ్లండు రక్షించలేదు కనుక, పంజాబ్‌లో ఘోరాలు చోసింది కనుక బ్రిటిషు ప్రభుత్వం పాపి. అలాంటి పాపి చేతులతో దేశాన్ని రక్షించుకోవటం గాంధీగారి దృష్టిలో పరువు తక్కువ. కాబట్టి విదేశీయులతో యుద్ధం జరుగుతున్న సమయాన దేశాన్నేలే ప్రభుత్వంతో చెయికలపకుండా, దేశాన్ని నాశనం కానివ్వటమే మేలు అని గాంధి ఉవాచ.

పైన ఉటంకించిన చారిత్రక సాక్ష్యాలను, ఘటనా క్రమాన్ని గమనిస్తే దేశంపై దాడికి అఫ్గాన్ సుల్తాన్‌ను బుద్ధిపూర్వకంగానో, అసంకల్పితంగానో గాంధీ మహాశయుడు ప్రోత్సహించిన మాట నిజమేనని తేలుతుంది. అఫ్గాన్లను తాను ఆహ్వానించినట్టుగా తన

మాటలను అర్థం చేసుకోవడానికి తాను ఆస్కారం ఇచ్చిన సంగతీ మహాత్ముడే ఒప్పేసుకున్నాడు. విదేశీ సుల్తానుకు మహమ్మదలీ పంపిన ద్రోహపూరితమైన టెలిగ్రాం కూడా ఈ మహానుభావుడు రాసి పెట్టిందేననీ శ్రద్ధానందస్వామి బయట పెట్టాడు. అదీ తన మరణానంతరం వెలువడిన ఏ గ్రంథంలోనో కాదు. తన జీవిత కాలంలోనే, గాంధీగారి ఎరుకలోనే **'లిబరేటర్'** పత్రిక 29-7-1926 సంచికలో గాంధీ గుట్టును శ్రద్ధానందస్వామి రట్టు చేశాడు. ఆయనన్నది అబద్ధమైతే, గాంధీగారు వెంటనే దాన్ని ఖండించి ఉండాల్సింది. ప్రతి చిన్న విషయాన్నీ పట్టుకుని, పత్రికలో, ప్రసంగాల్లో సుదీర్ఘంగా సాగదీసే పెద్దమనిషి, స్వామీజీ అన్నదానికి నోరు మెదిపితే ఒట్టు. సిగ్గుచేటు ప్రకరణం క్రమేణా మరపున పడ్డాక, శ్రద్ధానంద గతించి పద్నాలుగేళ్ల గడిచాక, టెలిగ్రాం సంగతి ఎవరో గుర్తుచేసి, రెట్టించి అడిగితే మహాత్మాజీ ఇలా సెలవిచ్చాడు.

"I do not remember having drafted any telegram on behalf of Maulana Mahomed Ali to the then Amir. The late Swamiji never referred the matter to me for confirmation." **[Harijan,** 10.2.1940**]**

*(మౌలానా మహమ్మదాలీ పసుపున నేను టెలిగ్రాం ముసాయిదా తయారు చేసినట్టు నాకు గుర్తు లేదు. మరణించిన స్వామీజీ దాని గురించి ధ్రువీకరణ కోసం ఏనాడూ నన్ను అడగలేదు.)*

సమయానుకూలంగా మాటలు మార్చటంలో కన్యాశుల్కం గిరీశం కంటే గాంధీగారు గొప్పవాడు!

**అంతరిస్తున్న జాతి**

**ఇప్పటికి ఇరవై రెండు అధ్యాయా లయ్యాయి. అసలు విషయంలోకి ఇంకా వెళ్లనే లేదు.**

**జాతి తనను తాను మరచి, చిత్రమైన చిత్తభ్రాంతితో పడి, ధర్మానికి దూరమై, అజ్ఞాన తిమిరంలో కొట్టుమిట్టాడుతున్న నేటి అభారతీయ, ఆధార్మిక సంధియుగంలో స్వామి శ్రద్ధానంద పేరు చాలా మందికి తెలియదు. తెలిసిన కొద్దిమందిలో చాలామంది ఆయనను 'శుద్ధి' ఉద్యమం నడిపి, మహమ్మదీయుల ఆగ్రహానికి గురై, ఒక ముసల్మాన్ ముష్కరుడి చేతిలో హతమైన ఆర్యసమాజ్ నాయకుడిగానే గుర్తు పెట్టుకుంటారు. ఆయన ప్రస్తావన ఎక్కడ వచ్చినా అదే మాట చెబుతూంటారు. ఎందుకంటే అంతకు మించి ఆయన గురించి వారికి తెలియదు కనుక. తెలుసుకుందామని ఉన్నా - పథకం ప్రకారం జరిగిన చరిత్ర తిరగమోతలో ఆయన ఆనవాళ్ల చాయలు లీలగానైనా ఎక్కడ పొడగడతాయో పోల్చుకునే కోరిక, తీరిక లేకపోవడం వల్ల.**

అవగాహన పరిమితమైన అసంపూర్ణ ప్రజ్ఞావంతుల నోట 'శుద్ధి', 'హత్య'ల మాట పదేపదే విన్న జనానికి శ్రద్ధానంద స్వామి అంటే మతమార్పిడులకు పాల్పడి, అన్య మతస్థులకు ఒళ్లు మండించి, బలవన్మరణాన్ని కొని తెచ్చుకున్న హిందూ తీవ్రవాద మత నాయకుడన్న అభిప్రాయం సహజంగా కలుగుతుంది. అలాంటి మతవాది కాబట్టే మతాతీత లౌకిక విధానాన్ని నమ్మే ఆధునిక సెక్యులర్ శకారులను శ్రద్ధానంద మీద అనన్య పూజ్యభావం లేకపోయిందన్న అపోహ తలెత్తుతుంది. దాని తొలగించే ప్రయత్నంలోనే శ్రద్ధానంద స్వామి విలక్షణ జీవితంలోని వివిధ పార్శ్వాలను పరామర్శించవలసి వచ్చింది.

సంకుచిత మతతత్వం లేని విశాల హృదయులు... నీతికి, నిజాయతీకి ప్రతిరూపమైన ఆదర్శమూర్తులు అని అందరూ పూజించే మహాత్ముల బోలుతనం బయటపడితేగానీ - వారు నిరాదరించి, వక్రంగా చిత్రించిన మహాపురుషుడి విశిష్ట వ్యక్తిత్వం అర్థంకాదు. ఏది నకిలీయో నిరూపిస్తే తప్ప ఏది అసలో తేటపడదు. అందుకే అసలైన కథానాయకుడి కంటే సిసలైన ఖల నాయకుడి ప్రస్తావన ఇప్పటిదాకా ఒకింత ఎక్కువగా వచ్చింది.

హిందూ - ముస్లిం ఐక్యతకు గాంధీ కంటే ముందు నుంచే నిబద్ధుడై, గాంధీకంటే ఎన్నో రెట్లు మిన్నగా మహమ్మదీయ వర్గాల విశ్వాసాన్ని చూరగొన్న శ్రద్ధానంద సన్యాసి అనంతర కాలంలో అదే ముస్లిం సమాజానికి కంటగింపు అయ్యాడు. డెబ్బై ఏళ్ల తన జీవితకాలంలో అరవై ఏడేళ్ల పర్యంతం జాతీయోద్యమ ప్రధాన స్రవంతిలో భాగమై, కాంగ్రెసు ముఖ్యుల్లో ఒకడిగా ఎంచబడ్డ స్వామి చివరి మూడేళ్లలో భిన్నమైన భూమిక వహించాడు. చిరకాల చరిత్రలో ఎవరూ తలపెట్టని మహాకార్యానికి జీవితాన్ని అంకితం చేశాడు. కడకు తన జీవితాన్నే బలి ఇచ్చాడు.

దానికి పెద్ద పూర్వరంగం ఉంది.

హిందువులు, ముస్లింలు ఏకమై ఎదురుతిరిగితే భారతదేశంలో తనకు పుట్టగతులుండవన్న యథార్థం 1857 తొలి స్వాతంత్ర్య సంగ్రామంలో చావుతప్పి కన్నులొట్టపోయి అదృష్టంకొద్దీ బయటపడిన తరువాత తెల్లదొరతనానికి ఎరుకపడింది. స్వామి దయానంద సరస్వతి పూనికతో పుష్కరకాలం పాటు ఉజ్వలంగా సాగిన గోరక్షణ ఉద్యమం తొలి దశలో... హిందువులతో ముసల్మాన్లు చేతులు కలిపి తమకు చెమటలు పట్టించాక - ఎలాగైనా వారిని విడదీసి, వైషమ్యాలు పెంచితేగాని తమకు మనుగడ ఉండదని తెల్లవారికి మరీ రూఢీ అయింది. 'విభజించి పాలించే' ఉద్దేశంతోనే మహమ్మదీయులను చేరదీసి, అడక్కుండానే తాయిలాలు ఇచ్చి, రాయితీలూ, ప్రత్యేక సౌకర్యాలూ ఎరవేసి జాతీయోద్యమ స్రవంతి నుంచి పరిపరి విధాల ముసల్మాన్లను వెనక్కి లాగసాగారు. వివేకానంద, బంకించంద్ర వంటి మహనీయుల స్ఫూర్తితో హిందువుల్లో జాతీయ భావం గట్టిపడి, పోరాట దీక్ష పెరిగేకొద్దీ ముస్లిం వర్గాన్ని తమవైపు తిప్పుకునేందుకు నానా కుతంత్రాలు పన్నారు. విభజించి పాలించే దుష్ట విధానంలో భాగమే కర్జన్‌దొరర పుణ్యం కట్టుకున్న బెంగాల్ విభజన.

20వ శతాబ్దం ఆరంభం మవరకూ బెంగాల్ రాష్ట్రంలో ఇప్పటి బంగ్లాదేశ్, మన పశ్చిమబెంగాల్, బీహార్, ఒరిస్సా రాష్ట్రాలు, చోటా నాగపూర్ ప్రాంతం కలిసి ఉండేవి. దాని వైశాల్యం 1,90,000 చదరపు మైళ్లు. 1901లో జనాభా 8 కోట్లు. జాతీయోద్యమానికి ఆ రాష్ట్రం పట్టుగొమ్మ. మహమ్మదీయుల సంఖ్య బాగా ఎక్కువ అయినా మొదటి నుంచీ అక్కడ హిందువులే మెజారిటీ. 1872 జనాభా లెక్కల్లో ఆ రాష్ట్ర ముస్లిం జనాభా కోటీ అరవై ఆరు లక్షలు కాగా హిందువుల సంఖ్య కోటీ డెబ్బై ఒక లక్షలు. అంటే ఐదు లక్షలు ఎక్కువ. నాలుగు దశాబ్దాలు తిరిగేసరికి తారతమ్యం ఎంతలా తలకిందులైందంటే - 1911 జనాభా లెక్కలకల్లా బెంగాల్‌లో ముస్లిం జనాభా 52.3 శాతానికి దూసుకుపోగా హిందువుల సంఖ్య 45.2 శాతానికి దిగజారిపోయింది. విపరీతమైన ఈ తేడా వెనుక తెల్లవారు కట్టుకున్న పుణ్యం చాలా ఉంది.

త్వరితగతిన పెరుగుతున్న హిందూ ఉద్ధతికి అడ్డుకట్టవేసి ముస్లిం మెజారిటీ రాష్ట్రాన్ని తయారుచేయటానికే విభజనను తలపెట్టినట్టు

లార్డ్ కర్జన్ బాహాటంగానే చెప్పాడు. ప్రజలు ఎంత ప్రతిఘటించినా లెక్కచేయక బ్రిటిషు వారు 1905 అక్టోబరు 16న అడ్డగోలుగా చేసిన బెంగాల్ విభజనతో హిందువులు తూర్పు రాష్ట్రంలో మతపరంగా, పశ్చిమ రాష్ట్రంలో భాషా వరంగా మైనారిటీలయిపోయారు. సామాజికంగా, సాంస్కృతికంగా పేరెన్నికగన్న బెంగాలీల సంఘీభావాన్ని దుర్మార్గపు విభజన దెబ్బతీసింది. దానిని నిరసిస్తూ దేశమంతటా పెల్లుబికిన మహోద్యమానికి తలవంచి తెల్లదొరతనం 1911లో విభజననైతే రద్దు చేసింది. కాని సరికొత్త పాత రాష్ట్రానికి సరిహద్దులు నిర్ణయించే సందర్భాన చూపిన చేతివాటం మూలంగా ముస్లింలది సంఖ్యాపరంగా మెజారిటీ అయింది. జనాభాలో సహజంగా ఉండే పెరుగుదలకు తోడు హిందూ స్త్రీల అపహరణలూ, బలాత్కారాలకు తెల్లవారి పరోక్ష ప్రోద్బలాలు, బలవంతపు మతమార్పిళ్లు, మతం మారితే పొందే ప్రత్యేక హక్కుల గురించి ఎడతెగని ప్రచారాలు కూడా దీని వెనక పనిచేశాయి.

ఉదాహరణకు బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం ప్రచండంగా నడుస్తున్న సమయాన 1906 మే 25న తూర్పు బెంగాల్ లెఫ్టినెంట్ గవర్నర్ సర్‌ఫుల్లర్ ఒక సర్క్యులర్ జారీ చేశాడు. ప్రభుత్వోద్యోగాల్లో గణనీయ భాగాన్ని ఇకపై మహమ్మదీయులకు మాత్రమే కేటాయిస్తామన్నాడు. ప్రతిభ, యోగ్యత ఉన్న హిందువులు అందుబాటులో ఉన్నా సరే, వారికి రాకుండా కనీసార్హత ఉంటే చాలు ముస్లిం అభ్యర్థులను మాత్రమే ఈ కోటా కింద ఎంపిక చేయాలని, సర్క్యులర్‌లో నిర్దేశించాడు. కరువు కాటకాలతో అలమటిస్తున్న కాలంలో మతం మారితే కొలువు దొరుకుతుందన్న ఆశతో చాలామంది హిందువులు మతాభిమానం చంపుకుని మహమ్మదీయ మతం పుచ్చుకున్నారు.

మహమ్మదీయుల పట్ల సర్కారీ పక్షపాతం ఎంత దూరం వెళ్లిందో 1907 సూరత్ కాంగ్రెసు అధ్యక్షోపన్యాసంలో రాస్ బిహారీ ఘోష్ విపులంగా వివరించాడు. ఉదాహరణకు ఆయన ఎరుకలో ఒక సెషన్సు జడ్జి సాక్షును హిందువులు, మహమ్మదీయులు అని రెండు తరగతులుగా విభజించేవాడట. మహమ్మదీయుల సాక్ష్యాలకు మాత్రమే విలువ ఇచ్చేవాడట !

ఇదే కాలంలో మాంచెస్టర్ గార్డియన్ పత్రిక ప్రతినిధిగా హెచ్.డబ్ల్యు. నెవిన్సన్ ఇండియాలో పర్యటించాడు. తాను కన్నదీ, విన్నదీ గుదిగుచ్చి 1908లో The New Spirit in Indian అనే గ్రంథాన్ని వెలువరించాడు. ఈ దేశంలో తాను ఎక్కడికి వెళ్లినా ఇంగ్లీషు ఆఫీసర్లు తగవు వచ్చినప్పుడు తప్పొప్పులతో నిమిత్తం లేకుండా మహమ్మదీయులను వెనకేసుకు రావటం గమనించినట్టు అందులో రాశాడు.

దేశాన్నేలే వారే పక్షపాతులైనప్పుడు వివక్షకు గురైన వర్గాల్లో అభద్రతా భావం పెరగటం, దాని నుంచి బయటపడేందుకు ఏలినవారికి అభిమానపాత్రమైన శ్రేణుల్లో చేరటం మేలన్న అభిప్రాయం కలగటం సహజం. నిజానికి ఈ రకమైన ధోరణి బెంగాల్ విభజనకు ముందే మొదలైంది. 1872లో ముస్లింలకంటే హిందువుల జనాభా 5 లక్షలు ఎక్కువగా ఉన్న బెంగాల్‌లో రెండు దశాబ్దాలు నిండకుండా పరిస్థితి మౌలికంగా మారి ముస్లింల జన సంఖ్య హిందువుల కంటే పదిహేను లక్షలు ఎక్కువ అయింది. ఈ పరిణామాన్ని 1891 జనాభా గణాంకాలను తయారుచేసిన C.J.O.'Donnell తన నివేదికలో అనేక కోణాల నుంచి విశ్లేషించాడు. ఇతర మతాల వారు తమ వారిని లాక్కుంటుంటే నిర్లిప్తంగా ఉండటం, అన్యమతాల వారిని తమలోకి ఆకర్షించేందుకు ఎట్టి ప్రయత్నమూ చేయకపోవటం హిందువుల బలహీనతగా డోనెల్ పేర్కొన్నాడు. ఈ ధోరణి ఇలాగే సాగితే కొన్ని శతాబ్దాల్లో హిందూ జాతి మొత్తం తుడిచిపెట్టుకు పోగలదని కూడా తన నివేదికలో హెచ్చరించాడు.

జనాభా గణాంక నివేదికలు చూస్తూ పోయాక, నిపుణుల మొట్టి కాయలు పడ్డాక, ముస్లింలలో వేర్పాటుతత్వాన్ని పెంచేందుకు, హిందువులకు వ్యతిరేకంగా వారిని తమవైపు చేరదీసేందుకు బ్రిటిషు పాలకుల పన్నాగాలు అర్థమయ్యాక, తమ కాళ్లకింది నేల క్రమంగా కుంచించుకు పోతున్నదన్న సంగతి హిందూ ప్రముఖులకు మెల్లిగా అర్థమైంది. ముస్లింలు మైనారిటీగా ఉన్నప్పుడే... సంఖ్యాబలంతో నిమిత్తం లేకుండా తమ చారిత్రక ఆధిక్యాన్ని, రాజకీయ ప్రాధాన్యాన్ని గుర్తించి, హిందువులకు తీసిపోని విధంగా అన్ని రంగాల్లో తమకు పెద్దపీట వేయాలన్నా డిమాండు అంతకంతకూ అధికమవుతున్నది. ఇక బెంగాల్‌లోవలె ముస్లింలదే మెజారిటీ అయితే దేశంలో వారి దూకుడుకు, తమ అగచాట్లకు అంతుండదన్న భయం హిందూ వర్గాల్లో పొడసూపింది.

దానికి అక్షర రూపమే లెఫ్టినెంట్ యు.ఎన్. ముఖర్జీ **Dying Race** (అంతరిస్తున్న జాతి) పేరిట 1909లో వెలువరించిన చిరుపొత్తం. సుప్రసిద్ధ జాతీయ నాయకుడు సురేంద్రనాథ్ బెనర్జీకి ఈ ముఖర్జీ స్వయానా అల్లుడు. మామగారి సంపాదకత్వంలో వెలువడే 'బెంగాలీ' పత్రికలో దీన్ని మొదట సీరియల్‌గా ప్రచురించాడు.

బెంగాల్ రాష్ట్రంలో ముస్లిం జనాభా ముప్ఫై ఏళ్లలో 33 శాతం పెరగగా హిందువుల సంఖ్య 17 శాతం మాత్రమే పెరిగిందని గణాంకాల ఆధారంగా నిరూపించి, ఈ విపరీత వ్యత్యాసానికి కారణభూతమైన వివిధానేక అంశాలనూ ముఖర్జీ సాకల్యంగా చర్చించాడు. విదేశీయుడైన O'Donnel ఏనాడో చేసిన హెచ్చరికను సీరియస్‌గా తీసుకుని, ముంచుకొస్తున్న ప్రమాదాన్ని గుర్తించి హిందువులు సకాలంలో మేలుకొనకపోతే అమెరికా, న్యూజిలాండుల్లోని ఆదిమ తెగల్లాగే హిందూ జాతి కూడా క్రమేణా అంతరించిపోగలదని హెచ్చరిస్తూ ముఖర్జీ తన పుస్తకాన్ని ఇలా ముగించాడు.

The Mohamedans have a future and they believe in it - we Hindus have no conception of it. Time is with them - time is against us. At the end of the year they count their gains, we calculate our losses. They are growing in number, growing in strength, growing in wealth, growing in solidarity. We are crumbling to pieces. They look forward to a United Mohamedan World. We are waiting for our extinction.

*('మహమ్మదీయులకు ఒక భవిష్యత్తు ఉంది. దాన్ని వారు నమ్ముతారు. హిందువులమైన మనకు అలాంటి భావన ఏదీ లేదు. కాలం వారికి అనుకూలం. మనకేమో ప్రతికూలం. సంవత్సరం తిరిగేసరికి వారు లాభాలను లెక్కపెడతారు. మనం నష్టాలను లెక్కపెట్టుకుంటాం. వాళ్లు సంఖ్యలో, బలంలో, సంపదలో, సంఘీభావంలో పెరుగుతూ పోతున్నారు. మనం ముక్కలవుతున్నాం. వారు సమైక్య మహమ్మదీయ ప్రపంచం కోసం ఎదురుచూస్తున్నారు. మన అంతర్ధానానికి మనం వేచి ఉన్నాం')* .. **శేషము 18వ పేజీలో**

# కుటుంబం సుఖంగా ఉండాలంటే

ప్రపంచ యువకుల్లారా ! మీరిది గుర్తించాలి. మీరు మీ తల్లిదండ్రుల్ని సంతోషపెడుతూ వారి సుఖజీవనానికి సహాయపడితే - ముందు ముందు మీ బిడ్డలు కూడా మీతో మంచిగా ప్రవర్తించి మీ సుఖాలకు దోహదపడతారు. మీరు మీ తల్లి దండ్రుల్ని కష్టపెడితే దాని పరిణామం చాలా భయంకరంగా ఉంటుంది. ఎవరు ఎలా చేస్తే వారికి అలాంటి ఫలితమే దక్కుతుంది. ఇందుకు చరిత్రే సాక్ష్యం. ఢిల్లీ సింహాసన చరిత్రను చూడండి. బైరంఖాన్‌ను అక్బర్, అక్బరును జహంగీర్ జహంగీర్‌ను షాజహాన్, షాజహాన్‌ను ఔరంగజేబు పెట్టిన కష్టాల కారణంగా మొగల్ సామ్రాజ్యమే ఢిల్లీకి దూరమై పోయింది !

ఈ ఉపనిషత్ సందేశం చూడండి.

**పితృదేవోభవ** ॥ - తై. శిక్షావల్లీ 11-2. తండ్రిని దేవునిగా భావించు. ఆయన్ని ఆదరించు. నేటికాలంలో ప్రజలు తల్లి దండ్రులకు శ్రాద్ధం పెడుతున్నారు. ఆశ్రాద్ధం ఎలాంటిది !

**"జీవిత బాప సే దంగమ దంగా**
**పరే హుయే కో పహుంచానే గంగా"**

తండ్రి బ్రతికి ఉన్నప్పుడు రోజూ తగాదాయే. చనిపోగానే గంగాజలం తర్పణం చేయడం - ఇది పితృభక్తి కాదు. తల్లిదండ్రులు జీవించి ఉన్నప్పుడే వారికి శుశ్రూషలు చేయాలి. వారి ఆశయాల్ని వ్రతాల్ని పూర్తిచేయడం బిడ్డల విధి. వేదోక్తమైన "అనువ్రతః" అనేశబ్దాన్ని ధ్యానంలో ఉంచుకొని, తండ్రి చేస్తున్న పుణ్యకార్యాల్ని, ఆచరిస్తున్న సదాచారాల్ని బిడ్డలు అనుసరించాలి. అయితే తండ్రి మద్యపానం చేసినా, సిగిరెట్లు త్రాగినా అలాంటి దురభ్యాసాల్ని పిల్లలు అనుకరించకూడదు. దుస్సంగ ప్రభావం వల్ల తండ్రి జారుడు (వ్యభిచారి), చోరుడు (దొంగ) వంచకుడైతే, అలాంటి దుర్వ్యసనాల్ని, దురాచారాల్ని పిల్లలు అనుకరించకూడదు. ఒకవేళ తండ్రి - అధర్మా చరణాన్ని ప్రోత్సహించినప్పటికి వాటిని పిల్లలు పాటించకూడదు. తండ్రి అధర్మవర్తనుడైనా భోజన, ఆచ్ఛాదనాలకు అధికారి అవుతాడు.

**పుత్రుడు తల్లికి సేవ చేసేవాడు కావాలి :-**

2. **మాతా భవతు సమ్మనాః** :- పుత్రుడు మాతృమూర్తి ఎడల ప్రేమతో వ్యవహరించాలి. మనుమహర్షి ఏమంటున్నాడో చూడండి.

**యంమాతా పితరౌ క్లేశం సహేతే సంభవే నృణామ్।**
**న తస్య నిష్కృతిః శక్యాకర్తుం వర్ష శతైరపి ॥**

మను. 2-227

బిడ్డల్ని కనడంలో (గర్భధారణ - ప్రసవవేదన - పాలన - పోషణ, విద్యా శిక్షణ మొదలైన వానిలో) తల్లి దండ్రులనుభవించే కష్టాలకు, బాధలకు శత జన్మలలో కూడ పుత్రులు బదులు తీర్చుకోలేరు. మహాభారతంలో యక్ష - యుధిష్ఠిర సంవాదం ద్వారా గూడ మాతృ మహత్త్వము తెలిసికొనగలం.

**యక్షుడు :- ధర్మరాజా ! కింస్విద్ గురుతరం భూమేః ॥ - మ.భా వనపర్వం. 313-59**
**భూమికంటే గురుతరమైనదేది ?**
**ధర్మరాజు :- మాతాగురుతరా భూమేః ॥ -**
**తల్లియే భూమికంటే బరువైనది (గొప్పది)**

నేటి వైజ్ఞానికులు భూమిని తూచగలిగారు. కాని తల్లి యొక్క హృదయాన్ని తూచలేకపోయారు. బిడ్డల విషయంలో తల్లి హృదయ మందున్న భావాలెటువంటివో ఈ చారిత్రక ఘటన వలన తెలియగలం.

మాతృఋణాన్ని తీర్చుకోవాలనే ఉద్దేశ్యంతో వీరబలుడు (అక్బర్ ఆస్థానంలో మంత్రి) ఒక లక్ష రూపాయలు ఒక సంచిలో పోసి తల్లి పాదాల వద్ద ఉంచి ఇలా అన్నాడు. "అమ్మా, ఈ ధనం ఎంతైనా దానం చేయి - దానితో నా మాతృఋణం తీరిపోతుంది." ఇలా కొన్ని రోజులు చెప్పనిచ్చి ఒకనాడు తల్లి అన్నది. "నాయనా, నిజంగా నీవు నా ఋణం తీర్చుకోదలచితే ఒక రాత్రి నా ప్రక్కలో నాతో పాటు పడుకో అన్నది. పుత్రుడు తల్లి మంచం మీద పడుకోడానికి అంగీకరించాడు. ఆ రాత్రి పడుకొన్నాడు. వీరబలునికి నిద్రరావడం మొదలుకాగానే - తల్లి లేపి నాయనా దప్పిక అవుతున్నది మంచినీళ్ళు త్రాగించుమని కోరింది. వీరబలుడు సంతోషంగా లేచి మంచి నీటి గ్లాసును తల్లికందించాడు. తల్లి ఒకటి రెండు గుటకలు వేసి తక్కిన జలాన్ని మంచం మీద దొర్లించగా పడకంతా తడిసిపోయింది. ఇది చూచి వీరబలున్నాడు "అమ్మా నీవేమి చేశావు ? నాయనా పొరపాటయినదని తల్లి జవాబిచ్చింది. మరల వీరబలుడు గురకలు పెట్టి నిద్రపోసాగాడు. అప్పుడు తల్లి అతనిని లేపి దప్పికయినది నీళ్ళవ్వమని అడిగింది. 'అమ్మా' నీవిప్పుడే కదా నీళ్ళు త్రాగినది, ఇంతలోనే దప్పికయినదా, నూనె పదార్థం తిన్నావా అని అడిగి లేచి మంచినీళ్ళతో నిండిన గ్లాసునందించాడు. మొదటి లాగానే తల్లి ఏకొంచెమో నీరు త్రాగి తక్కిన నీటిని మంచం మీద దొర్లించింది. విసుగుతో 'అమ్మా - నీవేమి చేశావు - ప్రక్క అంతా నీటితో తడిపి వేశావే' అని అన్నాడు. 'బిడ్డా - చీకటిలో గ్లాసు చేతినుండి జారిపోయినదని అమ్మ అన్నది. వీరబలుడు మౌనం వహించి మరల పడుకున్నాడు. వెంటనే గాఢనిద్రలోకి పోయాడు. మరలా లేపి తల్లి నీళ్ళు కావలెనన్నది. ఈసారి వీరబలునికి కోపం తీవ్రంగా వచ్చింది. 'అమ్మా - నన్ను నిద్రపోనిస్తావా లేదా? దప్పిక దప్పిక అని మాటిమాటికి నన్నెందుకు లేపుతావు.' తల్లి మొదటి లాగానే నీళ్లు కొంచెం పెదవులకు తాకించి మరల తక్కిన నీటిని ప్రక్క మీద పోసింది. ఇప్పుడు వీరబలుడు సహించలేక మహా కోపంతో ఇట్లన్నాడు - 'నీ బుద్ధి పని చేయడం లేదా? అప్పుడు తల్లి అన్నమాటలు - 'బిడ్డా ! చాలు చాలు నీవునా ఋణాన్ని తీర్చుకొన్నావు. నీవు తల్లి ఋణాన్ని తీర్చుకోగలవా? నీతల మీద ఎన్ని వెంట్రుకలున్నాయో, అన్ని జన్మలెత్తి నిరంతరం సేవ చేసినా తల్లి ఋణాన్ని తీర్చుకోలేవు ఎందుకని? విను, నీకు చెబుతాను.

నీవు నాగర్భంలో ఉన్నావు. ప్రసవించే రోజులు దగ్గరకు వచ్చాయి. నాగర్భంలో ఉన్న శిశువు బాలుడా, బాలికా అని జ్యోతిష్కుల నడిగాను. అందరు ఒకే స్వరంతో 'పిల్లవాడే' నన్నారు. అయితే నా పిల్లవాడు ఏమి కాగలడు ? అని అడిగాను. దీనికి ఒక జ్యోతిష్కుడన్నాడు. ''నీకు రాత్రి మొదటి జాములో ప్రసవమైనట్లయితే ఆ పిల్లవాడు నగరానికి కావలివాడుగా ఉంటాడు. రెండవ జామున ప్రసవమైతే నగర కారాగారానికి నౌకరవుతాడు. మూడవ జామున ప్రసవమైతే మంత్రి కాగలడు. రాజు అనిపించుకుంటాడు. నాల్గవ జామున ప్రసవమైతే, మహారాజు కాగలడు అన్నాడు. నాకు ప్రసవ సమయం సమీపించగానే పరమేశ్వరునితో 'ఓ భగవంతుడా' నాకు మొదటి జాము, రెండవ

జాములో ప్రసవం కాకుండా చేయమని ప్రార్థించాను. మొదటి జామున ప్రసవం జరుగలేదు. కాని రెండవ జాములో ప్రసవవేదన ప్రారంభమయింది. నాకాళ్ళను పైకెత్తి తాడుతో బంధించి మచ్చుకు వ్రేలాడేట్లు చేసితిని. నొప్పులు అధికమైనాయి. ఆబాధలతోనే రెండవ జాము గడిచిపోయింది. కాని వేదన భరించరానిదయినిది. ప్రాణాలు కంఠం వరకు వచ్చినాయి. విపశురాలనై మూడవ జామున నిన్ను కంటిని. దాని ఫలితంగానే నీవు మంత్రివయ్యావు. రాజు అని పిలువబడుతున్నావు. ఇప్పుడు నీవే చెప్పు - నీనిచ్చిన ఈబిల్ల పెంకులతో నాఋణం తీరిపోయిందా !

నీవు పసిబాలుడివి. ప్రక్కమీద మల మూత్రాలు విడిచేవాడివి. నీ ఉచ్చగుడ్డలు తీసి నాపాడి గుడ్డలతో నిన్ను కప్పి, నీతడిసిన గుడ్డలను నా క్రింద వేసికొని నిన్ను నిద్రబుచ్చేదానిని. ఒకరోజు కాదు వారం కాదు, మాసం కాదు, పరుసగా కొన్ని సంవత్సరాల వరకు - అంటే నీవు స్వయంగా పడుకోగలిగే వరకు ఇలా సేవ చేస్తూ ఉన్నాను. నీవైతే రెండు మూడూ సార్లు ప్రక్క తడిసిపోయినందుకే - అదీ నీటితో, ఆవేశ పడ్డావు గాబరా పడ్డావు ! వీరబలుడు సిగ్గుపడి తల్లి చరణాలపై వ్రాలి ! అమ్మా, నీవు ధన్యురాలవు. నీకు ఋణం చెల్లించడం అసాధ్యం' అన్నాడు. ఇట్టి మమతానురాగమూర్తి అయిన తల్లికి పుత్రుడు ప్రేమతో, భక్తితో సేవ చేయాలి. పొరపాటున కూడా ఎప్పుడూ ఆమెతో కఠోరంగా మాట్లాడ కూడదు.

మాతృదేవతకు పుత్రుడు చేయవలసిన కర్తవ్య కర్మను గురించి మహాభారతం శాంతి పర్వంలో ఇలా చెప్పబడింది.

"పాలన - పోషణ చేసి శిక్షాదీక్షలు కల్పించడం ద్వారా తండ్రి ధర్మ స్వరూపుడు. శరీరం మొదలైనవన్నీ తండ్రి నుండే కుమారునికి సంక్రమిస్తాయి. అందువలన సదా పుత్రుడు తండ్రి ఆజ్ఞను పాలించేవాడుగా ఉండాలి. తండ్రి మాటలు విని ఆచరించేవాడు సర్వపాప విముక్తుడౌతాడు.

తల్లి, బిడ్డల శరీరానికి కారణభూతురాలు. తల్లి ఉన్నప్పుడే పుత్రుడు సనాథుడవుతాడు లేకుంటే అనాథుడే. మాతృభక్తి గల పుత్రునికి, దారిద్ర్య దుఃఖం కాదు. తల్లి వలె బిడ్డల దుఃఖాన్ని తొలగించేవారు మరెవ్వరూ లేరు. అందువలననే ఆమెకు మాత, జననీ, ధాత్రీ, అమ్మ, వీరసూ, శుశ్రూ అనే నామాలున్నాయి. ఆమె చేసే ఉపకారాలు అగణనీయాలు. అందువలన తల్లి విషయంలో స్నేహం, భక్తి, వినమ్రతలను చూపించాలి.

మహాభారతం - అనుసాసన పర్వంలో మాతృభక్తిని గురించిన వర్ణన ఉంది. "తల్లిదండ్రులను సేవా శుశ్రూషలు, ఆదర సత్కారాలు చేయక, వారినెల్లప్పుడు కష్టపెట్ట బిడ్డలు పశుజన్మనెత్తి గాడిదగానో, కుక్కగానో, లేక పిల్లిగానో జన్మిస్తారు."

తల్లి మహత్తు :-

పద్మపురాణంలో చెప్పబడిన విషయం గమనించండి.

**సర్వతీర్థమయీ మాతా సర్వదేవ మయః పితా।**
**మాతరం పితరం తస్మాత్ సర్వయత్నేన పూజయేత్ ॥**
**మాతరం పితరం చైవయస్తు కుర్యాత్ ప్రదక్షిణమ్ ।**
**ప్రదక్షిణీ కృతా తేన సప్తద్వీపా వసుంధరా ॥**
**జామనీ చ కరౌయస్య పిత్రోః ప్రణమతః శిరః**
**నిపతన్తి పృథివ్యాం చ సోఽక్షయం లభతే దివమ్ ॥** - పద్మపురాణం సృష్టి 47-12-24

1. తల్లి సర్వతీర్థ స్వరూపురాలు. తండ్రి సర్వదేవతా స్వరూపం. అందువలన అన్ని విధముల ప్రయత్నించి తల్లిదండ్రులను పూజించాలి.

2. తల్లిదండ్రులకు ప్రదక్షిణము చేసిన పుత్రుడు సప్త ద్వీపయుక్త సమస్తపృథివికి ప్రదక్షిణ చేసిన వాడవుతాడు.

3. తల్లిదండ్రులకు ప్రణామం చేసేటపుడు ఏబిడ్డల మోకాళ్ళు, శిరస్సు, భూమిని స్పృశిస్తాయో వారికి అక్షయ స్వర్గం లభిస్తుంది.

భారతీయశాస్త్రాల్లోని ఈ ఉపదేశ రత్నాలు అన్యమత గ్రంథాల వరకు వ్యాపించినవి. బైబిల్ ఇలా ఉన్నది.

అన్య మత గ్రంథాలు కూడా తల్లిదండ్రుల సేవను గురించి నొక్కి చెప్పాయి :-

"Honour thy father and mother and he that curseth father or mother, let him die the death"
-Sr. Matthew 15-4

"తల్లితండ్రులను గౌరవించుము. సత్కరించుము. తల్లిదండ్రులను అవమానపరచువాడు చనిపోవడం మంచిది." కురాన్‌లో వ్రాయబడినది చూడండి.

"ఓ మానవుడా నీ తల్లిదండ్రులను గౌరవించి ఆదరించుమని అల్లా నిన్ను ఆజ్ఞాపించుచున్నాడు. తల్లిదండ్రులలో ఎవరైనా వృద్ధులయినపుడు వారిని ఆదరించడం బెదిరించడం చేయవద్దు. వారిని మధురమైన మాటలతో పలుకరించుము. వినమ్రభావంతో మృదువుగా వారి ఎదుటవంగి ఇట్లనుము. - ఓ అల్లా ! ఈ తల్లిదండ్రులు నా బాల్యంలో నన్నేవిధంగా పాలించి పోషించారో, అదేవిధంగా వీరి మీద దయజూపుము"
- సూరత్ బనే ఇజరాయిల్ 23-24

ఒకసారి మహమ్మద్ సాహెబ్ గారిని ఎవరో అడిగారట - జనాబ్, ప్రపంచంలో మనం ఎక్కువగా గౌరవించవలసిన వారెవరు? జనాబ్ : మాతృదేవి. మరలా అడిగినా అదే జవాబు. మూడవసారి అడిగినా అదే జవాబిచ్చారట. మాతృదేవి తరువాత గౌరవించదగిన వారెవరని అడగ్గా పితృదేవులు - తండ్రిగారని జవాబిచ్చారట.

తల్లిదండ్రులకు సేవచేసే సందర్భాన్ని ట్రిన్ ఎడ్వర్డ్స (Tryn Edwards) ఎంత ముచ్చటగా చెప్పాడో చూడండి.

"Honour thy parents, those that gave thee birth and watched in tenderness thine earliest days, and trained thee up in youth, and loved in all, honour, obey and love them, it shall fill their souls with holy joy, and shall bring down God's richest Blessings in thee and in days to come thy children shall honour thee and fill thy life with peace"

"నీకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల్ని ఆదరించు. బాల్యంలో వారు నిన్ను అతి ప్రేమతో పాలించి పోషించారు. యువకుడుగా ఉన్నప్పుడు నీకు విద్యాబుద్ధలు నేర్పారు. అన్ని సమయాల్లో నిన్ను ప్రేమతో కాపాడి పెద్దజేశారు. కాబట్టి నీవు కూడ వారిని ఆదరించాలి. వారి ఆజ్ఞల్ని పాలించాలి. కృతజ్ఞతా పూర్వకంగా ప్రేమతో శుశ్రూషలు చేయాలి. ఇలా చేయడం వలన

వారి హృదయం పరమానందభరితమౌతుంది. మిమ్ముల్ని ఆపరమేశ్వరుడు ఎల్లప్పుడు రక్షించునట్లు ప్రార్థన చేస్తారు. అదే అమూల్యమైన వరం మీకు. ఇంతేగాక మీ భావి జీవితంలో మీ సంతతి వారు కూడా మిమ్ముల్ని ఆదరించి ఆనందంతో సేవ, శుశ్రూషలు చేస్తారు. మీ జీవితం ప్రశాంతంగా ఆనందమయంగా గడిచిపోతుంది."

ఎంత మంచి ఉపదేశాలివి ? ప్రతిబాలుడు, బాలికపై ఉత్తమ సందేశ కర్తవ్యాన్ని ధ్యానంలో ఉంచుకొని ఆచరించాలి. తల్లిదండ్రుల్ని ఆదరించి, సత్కరించే బిడ్డలు ధన్యులు.

తల్లిదండ్రుల్ని ఎదిరించి, వారిని దుఃఖ పెట్టే పుత్రులు, పుత్రికలు యఫ్‌రెండోల్ఫ్ (F.Randolph) గారిచ్చిన సందేశాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి.

"Whosoever makes his father's heart bleed shall have a child that will revenge that deed"

"ఏ బిడ్డలు తమ తల్లిదండ్రుల్ని దుఃఖపెడతారో, వారి హృదయాన్ని గాయపరుస్తారో, వారిని కూడ అలాగే దుఃఖ పెట్టే బిడ్డలు వారికి కలిగి బదులు తీర్చుకుంటారు."

**తల్లిదండ్రుల సేవ ఎంతటి మహిమాన్వితమైందో ఒక కథ :-**

ఈ సందర్భంలో, తల్లిదండ్రుల సేవ ఎంతటి మహిమాన్వితమైందో, ఎంతటి ఉత్తమ ఫలితాన్నిస్తుందో ఇక్కడ ఒక కథను చెప్పుకవడం ఉచితంగా ఉంటుంది.

మహారాష్ట్ర దేశంలో ఒక నగరం, ఆ ణగరంలో ఒక మందిరం ఉంది. దానికి విష్ణు మందిరమని పేరు. మరాఠీభాషలో "విరు" మందిరం అంటారు. ఈ మందిరంలో విష్ణుమూర్తి విగ్రహంతో పాటు, వేరే గదిలో వృద్ధ దంపతుల విగ్రహాలు, మరొక గదిలో ఒక యువ దంపతుల విగ్రహాలు ఉన్నాయి. విష్ణుమూర్తితో పాటు ఈ మూర్తులెందు కున్నాయి ? ఈ మూర్తులను ఎందుకు దర్శించాలి ? ఈ విషయం అక్కడ ప్రచురించిన పుస్తకంలో ఇలా చెప్పబడింది.

ఒక యువకుడు, ఒక యువతి (దంపతులు) కలిసి తీర్థయాత్రకు వెళ్ళారు. మార్గ మధ్యలో వారికి "రైదాసు" అనే భక్తుడు కనిపించాడు. పతృభక్త రైదాసు చేస్తున్న తల్లిదండ్రుల సేవలను చూచి ఈ యువ దంపతులు కూడ తమ తల్లిదండ్రులకు సేవచేసి తరించాలని వ్రతము పట్టారు. యాత్ర ముగించుకొని, గృహం చేరి తల్లిదండ్రులకు ఎంతో సేవ చేస్తూ ప్రసిద్ధి పొందారు.

ఒక రోజు విష్ణు దేవుడు ఈయువ దంపతుల పితృసేవకు సంతోషించి దర్శన మివ్వడానికి వచ్చాడు. ఇంటి బయట నిల్చొని వారిని పిలిచాడు. "నాకిప్పుడు తీరికలేదు. తీరిక ఉన్నపుడు బయటకు రాగలను'' అని యువకుడు జవాబిచ్చాడు. ఈ మాటలు విన్న భగవంతుడు, "విష్ణుమూర్తి నిన్ను దర్శించ డానికి వచ్చాడని మరొకరి ద్వారా కబురు పంపించాడు. ఆ మాటలు వినిన యువకుడు ఒక ఇటుకను పంపించి, ఆ ఇటుక మీద కూర్చుండుమనినాడు. అవకాశం దొరికి నపుడు రాగలను అని చెప్పి పంపాడు. కూర్చోడానికి ఇష్టముంటే కూర్చోమనుము లేకుంటే వెళ్ళమనుము అన్నాడు. విష్ణుమూర్తి ఇటుక మీద కూర్చున్నాడు. అచటి భాషలో ఇటుకను 'వీర్' లేక 'విరు' అని కూడ పిలుస్తారు.

తల్లిదండ్రుల సేవను ముగించుకొని, యువకుడు బయటికి వచ్చి విష్ణుమూర్తికి నమస్కరించగా, "ఓ భక్తుడా ! నీ పితృసేవలకు సంతసించి నీకు దర్శనమివ్వాలని వస్తే నీవింత ఆలస్యంచేసి నిర్లక్ష్యం ఎందుకు చేశావు" అని విష్ణుమూర్తి అడిగినపుడు యువకుడు ఇట్లన్నాడు. స్వామీ, మీరింత వరకు ఎప్పుడు దర్శన మివ్వలేదు. నేడు దర్శనిమివ్వడానికి కారణమేమిటి ? అన్నాడు. విష్ణువు జవాబు - 'మొదట నీవేమి పుణ్యకర్మలు చేయలేదు. కేవలం పాపమే చేశావు. కాని నీవిపుడు చేస్తున్న పుణ్యకర్మలు అనంతంగా ఉన్నాయి. అందువలన నేను తప్పక నీకు దర్శనమివ్వడానికి రావలసి వచ్చింది.' అన్నాడు. స్వామీ నేనేమీ పుణ్యకర్మలుగాని పూజావిధులుగాని, ఆరాధనలు గాని చేయలేదే. దేవాలయానికి కూడ పోలేదు. మరి మీరు తప్పని సరిగా వచ్చి దర్శిన మివ్వడానికి నేను చేసిన పుణ్యకర్మలేవి ? అన్నాడు.

**విష్ణువు** :- నీవు నీ తల్లిదండ్రులకు కదుశ్రద్ధా భక్తులతో సేవలు చేశావు. ఆ సేవల ఫలితమే నేను నీకు దర్శనమివ్వడానికి కారణమైంది.

**భక్తుడు** :- మహాదయామయా ! ఏ తల్లిదండ్రుల సేవచేయుట వలన మీరిక్కడికి రాగలిగారో ఆపితృదేవతల సేవే చేసికుంటాను. వారిని వదలి ఇతరులకు నేనేమి చేయగలను, ఇక తమరు దయచేయండి అన్నాడు. ఇదీ కథ.

పరమాత్మ సర్వవ్యాపకుడు. అణువణువునందు, కణకణమునందు వ్యాపించి ఉన్నాడు. అందువలన పరమేశ్వరుడు ఒకచోటికి రావడం గాని, మరొకచోటికి వెళ్ళడం గాని చేయడు. తల్లిదండ్రుల్ని ఆదరించుతూ వారికి సేవా శుశ్రూషలు చేయడం ద్వారా పరమేశ్వరుని కూడ మనం దర్శించ గలమని ఈ కథ వల్ల మనకు స్పష్టపడుతుంది.

---

.....15వ పేజీ తరువాయి

ముఖర్జీ రచన చిన్నదే. అయినా దేశంలో పెద్ద సంచలనం రేపింది. హిందూ మతాభిమానం, సనాతన ధర్మం పట్ల విశ్వాసంగల వారందరూ ఉలికిపడి, అది గుర్తు చేసిన అంశాలను ఆలోచించటం మొదలెట్టారు. 1909 అక్టోబరులో ముఖర్జీ పత్రికా వ్యాసావళి పుస్తకంగా వెలువడింది. బెంగాలీలో దాని సంక్షిప్త రూపాన్ని అనువదించి, యాభైవేల ప్రతులను ఉచితంగా పంచారు. ఇంగ్లీషు మూలమైతే భారతదేశమంతటా మేధావి వర్గాల్లో చర్చనీయాంశమైంది. పొంచి ఉన్న ప్రమాదాన్ని నిరోధించడం ఎలాగన్న ఆందోళన అన్ని వర్గాల్లో, అన్ని ప్రాంతాల్లో రేకెత్తింది.

ముఖ్యంగా పంజాబ్‌లో అప్పటికే 'పంజాబీ' పత్రికలో వరస వ్యాసాల్లో లాలా లాల్‌చంద్ వంటి విజ్ఞులు వెలిబుచ్చిన భయాందోళనలను ముఖర్జీ రచన ధ్రువీకరించింది. బెంగాల్‌లో జరిగిందే తమకూ జరిగి ముస్లిందలి పైచేయి అయితే తమ రాష్ట్రాల్లో తమ స్థితి ఏమిటన్న పునరాలోచన అన్ని రాష్ట్రాల్లోని మేధావి వర్గాల్లో మొదలైంది. పరిస్థితి చేయిజారక ముందే ఏదో ఒకటి చేయాలన్న ఆతురత ఆర్య సమాజికులకు కలిగింది. అది పంజాబ్‌లో చరిత్రకెక్కిన 'శుద్ధి',కి దారి తీసింది.

1910-11లో పరిమితంగా పంజాబ్‌లో మొదలైన 'శుద్ధి', స్వామి శ్రద్ధానంద చేతిలో పద్ధాక మహోద్యమంగా రూపుదాల్చింది. చివరికి అదే ఆయన ప్రాణాన్ని బలితీసుకుంది.

## ఆర్య సమాజము న్యూబోయిన్‌పల్లి

(ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర-తెలంగాణ అనుబంధ శాఖ)

సికింద్రాబాద్ ఆధ్వర్యంలో

# గాయత్రి మహా యజ్ఞము

## అందరికి సాధరణ ఆహ్వానము

141 (నూట నలుబై ఒక్కటవ) ఆర్య సమాజ స్థాపన 8వ గాయత్రి మహా యజ్ఞము ప్రాతఃకంబ 6.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు నిరంతరం ఏప్రిల్ 8-4-2016 శుక్రవారము రోజున

**ఈ దినము మీరు ఎంత బీజీగా ఉన్న కూడా కానీ సంత్ కనీసం ఒక మూడు ఆహుతులు ఇవ్వడానికి సమయం కేటాయించి ఈ కార్యక్రమ శోభను పెంచగలరు ప్రార్థన.**

| ప్రెసిడెంట్ | ట్రెజరర్ | సెక్రటరి |
|---|---|---|
| **వరుణ్‌రాజ్** | **అంజిరెడ్డి** | **బృహస్పతి** |

ఆర్యసమాజ్ న్యూ బోయిన్‌పల్లి, పెద్దతోకట్ట, సికిందరాబాద్.

**సెల్ నెం. : 9652669732.**






## आर्यसमाज न्यू बोइनपल्ली, सिकन्दराबाद

**''आर्य प्रतिनिधि सभा आ.प्र.-तेलंगाना'' से अनुबंधित ।**

**के तत्तवादान में**

# गायत्रि महा यज्ञ

## में आप सभी आमंत्रित है

141वे आर्य समाज स्थापना दिवस के अवसर पर दिनांक 08-04-2016 शुक्रवार के दिन प्रातः 6.00 बजे से सायं 6.00 बजे तक गायत्रि महा यज्ञ का आयोजन किया जा रहा है । सभी से निवेदन है कि इस यज्ञ में कम से कम तीन-तीन आहुतिया देकर पुण्य के भाग्य बने और कार्यक्रम को सफल बनाए ।

| प्रधान | कोषाध्यक्ष | मंत्री |
|---|---|---|
| **वरणराज** | **अन्जिरेड्डी** | **बृहस्पति** |

आर्यसमाज न्यू बोइनपल्ली, पेद्दातोकट्टा, सिकन्दराबाद, **सेल नं : 9652669732**

# मजहब क्यों बने फिजूल का अड़ंगा ?

डॉ. वेदप्रताप वैदिक

आज ऐी दो घटनाएं सामने आई, जिनसे पता चलता है कि मज़हब या धर्म या संप्रदाय को फिजूल ही अड़ंगा बनाया जाता है । ये दो घटनाएं हैं, केरल और मेरठ की ! केरल के एक महिला कालेज में हिंदू लड़की नीरजा पढ़ती है । इस कॉलेज को 'मुस्लिम एजुकेशन सोसायटी' चलाती है । इस कॉज ने नीरजा का कालेज में आना इसलिए बंद कर दिया है कि उसने मुहम्मद रमीज़ नामक एक लड़के से शादी कर ली है । यह शादी दोनों ने कोर्ट में की है, क्योंकि दोनों के माता-पिता असहमत थे । दोनों ने शादी तो की है लेकिन दोनों में से किसी ने अपना मजहब नहीं बदला है । आश्चर्य है कि एक हिंदू लड़की, एक मुसलमान के घर में बैठ गई, इसका विरोध एक मुस्लिम कॉलेज कर रहा है । कॉलेज मुसलमानों का है तो न्हें खुश होना चाहिए कि उनकी एक संख्या बढ़ी । लेकिन वह खुश नहीं हैं । शायद इसलिए कि उस लड़की ने अपना धर्म नहीं बदला । वह हिंदू ही रही । इससे भी बड़ा कारण यह हो सकता है कि कालेज के संचालक डर गए हों । उन्हें लग रहा हो कि उनके कालेज की एक हिंदू लड़की यदि मुसलमान के घर बैठ गई तो कहीं केरल के हिंदू उन पर टूट न पड़ें । उनके कॉलेज में पढ़ रही सारी हिंदू लड़कियों के माता-पिता उनको कॉलेज से निकाल न लें । कारण जो भी हो, नीरजा और रमीज़ ने जो किया, उससे यह सिद्ध होता है कि मजहब या धर्म के मुकाबले प्रेम बड़ी चीज है । जिसने शुद्ध प्रेम का प्याला पिया हो उसके लिए मजहब क्यो चीज है ? वह धावक मंदिर और मस्जिद की उंची से उंची दीवारों को पलक झपकते ही लांघ जाता है । उसके सामने सारी सृष्टि एक खिलौना बन जाती है । दोनों प्रेमी एक-दूसरे के मजहब का सम्मान करते हैं लेकिन उन्हे वे अपने रास्ते का कांटा नहीं बनने देते । ऐसे लोग ही सच्चे धार्मिक होते हैं . वह धर्म ही क्या है, जो इंसान और इंसान में फर्क पैदा कर दे ? यही बात मेरठ में भी देखने में आई । मेरठ में एक अँधविद्यालय है, उसमें ७ साल की एक बच्ची, रिदा ज़ेहरा, पढ़ती है । वह देख नहीं सकती, लेकिन सुन सकती है और बोल सकती है । उसने सुन-सुनकर गीता के श्लोक इस तरह रट लिये हैं, जैसे कि वह उहें पढ़कर सुना रही हो । उसके अध्यापक प्रवीण शर्मा ने उसे एक श्लेक-वाचन प्रतिस्पर्था के लिए तैयार किया था । रिदा जेहरा से जब किसी ने पूछा कि तुम अल्लाह को मानती हो या भगवान को ? तो उसका जवाब था, 'मैं अंधी हूं । मैं तो उसे कभी देख नहीं पाउंगी । मैं तो उसकी इबादत (पूजा) करती हूं । गीता और कुरान दोनों पढ़कर ।' जेहरा के पिता रईस हैदर ने कहा कि 'मैं चाहता हूं कि मेरी बच्ची पढ़-लिखकर बड़ी ने । इससे क्या फर्क पढ़ता है कि वह कुरान पढ़ती है या गीता ? यदि वह दूसरे मजहब के बारे में भी जानकार है तो यह तो और भी अच्छी बात है ।' इस मामले में भी मजहब आड़े नहीं आ रहा । लेकिन हमारे मजहबीराजनीति में फंसे लोगों के लिए इंसानियत का यह मजहब बिल्कुल नागवार गुजरता है । उन्हें लगता है कि अगर लोग इसी तरह ढील लेने लगे तो हमारी दुकानों का क्या होगा ?

Dateof Publication 2nd & 17th of every Month, Date of posting 3rd and 18th of every month
आर्य जीवन 18-02-2016 Registered-Reg. No. HD/783/2015-17 RNI.No.52990/93

ఆర్య జీవన్
హిందీ-తెలుగు ద్విభాషా పక్ష పత్రిక
Editor: Vithal Rao Arya, M.Sc. LL.B., Sahityaratna
Arya Prathinidhi Sabha AP-Telangana, Sultan Bazar, Hyderabad-95.
Phone No. 040-24753827, 66758707, Fax: 040-24557946
Annual subscription Rs. 100/- సంపాదకులు - విఠల్‌రావు ఆర్య, ప్రధాన్ సభ

To,

ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ ఆధ్వర్యములో

# విద్వత్ సదస్సు

తేది :- 28-02-2016 ఆదివారము ఉదయము 10.00 గం॥ల నుండి
స్థలము :- పండిత నరేంద్ర భవనము, రాజమొహళ్ల, హైదరాబాద్.

ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర. -తెలంగాణ ఆధ్వర్యములో తెలంగాణ మరియు ఆంధ్ర ప్రాంతాలలో గల విద్వాంసుల సదస్సు జరుప నిర్ణయించడమైనది. ఈ సదస్సు పండిత నరేంద్ర భవనములో తేది **28-2-2016** ఆదివారము ఉదయము **10.00** గం॥లకు ప్రారంభమగును. ఇరు ప్రాంతాలలోగల విద్వాంసులందరు ఈ సదస్సులో పాల్గొని "నేటి పరిస్థితులలో ఆర్య సమాజ పాత్ర మరియు ఆర్య సమాజికుల కర్తవ్యము" అను విషయముపై తమతమ అభిప్రాయములు మరియు సూచనలు ఇవ్వగలరు. అంతరంగ సదస్యులు మరియు విశిష్టాహ్వానితులు ఈ సదస్సులో పాల్గొని సహకారాన్ని అందించగలరు. (భోజన వ్యవస్థ కలదు)

కార్యక్రమ అధ్యక్షులు : శ్రీ విఠల్ రావ్ ఆర్య, ప్రధాన్ సభ
సంయోజకులు : హరికిషన్ వేదాలంకార్ మంత్రి సభ

ధన్యవాదములు.
భవదీయులు

**హరికిషన్ వేదాలంకార్**
మంత్రి సభ
సెల్ : 09703066001

आर्य प्रतिनिधि सभा आँ.प्र.-तेलंगाना के तत्वावधान में

# विद्वत समागम

**दिनांक 28-02-2016 रविवार प्रातः 10.00 बजे से**
**स्थान :- पण्डित नरेन्द्र भवन, राजमोहल्ला, हैदराबाद**

**मान्यवर महोदय,**

आर्य प्रतिनिधि सभा आँ.प्र.-तेलंगाना के तत्वावधान में प्रान्त के समस्त विद्वानों का विद्वत समागम आयोजित करने का निर्णय लिया गया है और यह समागम पंडित नरेन्द्र भवन में दिनांक **: 28-2-2016 रविवार के दिन प्रातः** 10.00 बजे से आयोजित है । आ.प्र.-तेलंगाना प्रान्त से संबधित समस्त विद्वत जनों से निवेदन है कि अवश्य इस विद्वत समागम में भाग लेकर आज की परिस्तिथि में आर्य समाज के दायित्व पर तथा समस्त आर्य जनों के दायित्व पर विचार वयक्त कर मार्गदर्शन करें। अंतरंग सभा के सभी सदस्यों एवं विशेष आमंत्रित सदस्यों से भी निवेदन है कि इस समागम में भाग लेकर सहयोग प्रदान करें । (भोजन की व्यवस्था रहेगी)

अध्यक्षताथ : विट्ठलराव आर्य प्रधान सभा
संयोजक : हरिकिशन वेदालंकार मंत्री सभा

धन्यवाद

भवदीय

**हरिकिशन वेदालंकार**
मंत्री सभा
मोबाईल : 09703066001

THE VIEWS & THE NEWS PUBLISHED IN THIS ISSUE MAY NOT NECESSARILY BE AGREEABLE TO THE EDITOR
*Editor*: Vithal Rao Arya ● acharyavithal@gmail.com, Mobile : 09849560691

సంపాదకులు : శ్రీ విఠల్‌రావు ఆర్య, ప్రధాన్, ఆర్యప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ, సుల్తాన్‌బజార్, హైదరాబాదు-95. Ph: 040-24753827, Email : acharyavithal@gmail.com
संपादकः श्री विट्ठलराव आर्य प्रधान सभा ने सभा की ओर से आकृति प्रेस चिक्कडपल्ली में मुद्रित करवा कर प्रकाशित किया ।
प्रकाशकः आर्य प्रतिनिधि सभा आं.प्र.-तेलंगाना, सुल्तान बाज़ार, हैदराबाद तेलंगाना-95.